అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

వనపర్తి
నాగర్‌కర్నూల్
జోగులాంబ గద్వాల
నారాయణపేట

కొడుగల్ యాదయ్యకు దళిత రత్న అవార్డు

- ఆదివారం నూతన సచివాలయం ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు

సీఎస్‌లో..

8 పేజీలు | సోమవారం 1 మే 2023 | www.navatelangana.com



తడిసిన ధ్యానం కొనుగోలు చేయాలి

- మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలన
- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి

సీఎస్ లో..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి
- మహబూబ్నగర్ పట్టణంలోని గడియారం చౌరస్తాలో నిర్వహించిన నిరుద్యోగ నిరసన సభ



వివరాలు మెయిన్‌లో

కార్మికుల బతుకులు అధ్వానం

- బూడిదలోనే బాల్యం...మట్టిలోనే కార్మికుల బతుకులు
- భార్య భర్తల నెల జీతం ఐదువేలే
- వాయు జల కాలుష్యంతో ఆనారోగ్యాల పాలు
- మాకు సమాచారం లేదంటున్న లేబర్ కమీషనర్

బూడిదలోనే బాల్యం...మట్టిలోనే కార్మికుల బతుకులు అధ్వానంగా ఉన్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తలంపుతో ఏర్పాటు చేసిన కంపెనీలలో ఉండే కార్మికుల పరిస్థితులు సైతం దయనీయంగా ఉన్నాయి. ఇక్కడ 40 రకాల కంపెనీలున్నాయి. ఫార్మాకు చెందిన కంపెనీలు 25 ఉన్నాయి. జిల్లాలో ఏర్పాటుచేస్తున్న కంపెనీలపై ఉన్న ద్యాస కార్మికుల పట్ల చూపడం లేదు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చిన్న, పెద్దవి కలిపి మూడు వందల కంపెనీలున్నాయి. వీటిలో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు.వీరుగాక అయిల్ మిల్, ఇటుక బట్టీలు, సెక్యూరిటీ గార్డులుగా పనిచేసే వారు 10 వేల మంది వరకు ఉంటారు. ఇటుకబట్టిలలో పనిచేసే వారు మొత్తం చతీస్‌గడ్,




పంజాబ్‌కు చెందిన వారే ఉన్నారు. భూతపూర్ మండల పరిధిలోని వెలికిచెర్ల సమీపంలో ఒకాగితం కంపెనీ ఉంది.ఇక్కడ సుమారు 100 మంది కార్మికులు పనిచేస్తున్నారు. కాగితం నుజ్జు తెచ్చి కొత్త కాగితాన్ని తయారు చేయడానికి బయటకు పంపుతారు. కాగితం కంపెనీలో పనిచేసే వారి బతుకులు దయనీయంగా ఉంటాయి. వీరికి తెలుగురాదు. కంపెనీ నిబంధనలు వీరికి తెలియవు. కంపెనీ యజమానులు ఎంత ఇచ్చినా తీసుకుంటారు. ఇక్కడి కార్మికులు. భరత్, లీలా బతుకులు దయనీయంగా ఉన్నాయి. వీరు ఉంటున్న ఇళ్లు వెలుతురు, గాలి సౌకర్యం లేదు. కనీసం తాగునీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు. చిన్న పూరి గుడిసెలోనే వీరు జీవనం సాగిస్తున్నారు. కంపెనీ ఏదైనా సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. పరిష్కారం కోసం లేబర్ కార్యాలయం దగ్గరకు వెలితే... కంపెనీ ఎక్కడ ఉందని చెబుతున్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే దుర్బర పరిస్థితులు నెలకొన్నాయి.

మిగతా 4లో











కొనసాగుతున్న వీఓఏల సమ్మె



ధరూర్ : గద్వాల మండల సమైక్య ఆఫీస్ ఎదుట మండల కేంద్రంలో తమ హక్కుల సాధన కోసం 14 రోజులుగా ఐకేపీ వీవో ఏలు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకు 14వ రోజూ ఆదివారం వినూత్నంగా నిరసన చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా చెట్ల ఆకులు తింటూ వీవోఏలు తమ దీక్షను కొనసాగించారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ నుంచి ఐడీ కార్డు ఇవ్వాలని, ఆరోగ్య బీమా రూ.10 లక్షలు చెల్లించాలని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వీఓఏ మండల అధ్యక్షుడు తిమ్మప్ప, వెంకటేష్ జావిద్ శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత



గట్టు : మండలంలోని అంతంపల్లి గ్రామానికి చెందిన పోతురాజు రవికి సీఎం ఆర్ఎఫ్ కింద మంజూరైన రూ. 20000 చెక్కును ఎంపీపీ స్వగ్రామం చాగదోనలో ఎంపీపీ చేతులమీదుగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడు, టీఆర్ఎస్ నాయకులు గురన్న , ఆంజనేయులు నాగన్న , సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే



ధరూర్ : హైదరాబాద్‌లో ప్రారంభించిన నూతన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సచివాలయ కార్యాలయం ప్రారంభోత్సవంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర క్రీడలు, ఎక్సయిస్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కి , రోడ్లు భవనాల శాఖ మం త్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వారి చాం బర్లలో ఆసీనులవుతున్నందున శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర వినియోగదారురుల ఫోరమ్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య , జిల్లా గ్రంధాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


















బహిరంగ సభను విజయవంతం చేయాలి

- మే 7న ఐదుల లక్షల మందితో బహిరంగ సభ
- హాజరుకానున్న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి
- వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన నియోజకవర్గ ఇన్‌చార్జి



మరికల్ : మే 7న హైదరాబాద్, సరూర్ నగర్ మైదానంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే "తెలంగాణ భరోసా బహిరంగ సభను" విజయవంతం చేయాలని బీఎస్పీ నారాయణ పేట నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్ కోరారు. ఆదివారం మరికల్ మండలకేంద్రంలో బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొం దరి చేతుల్లో బందీ అయిన తెలంగాణ ను,దోపిడీ దొరల నుంచి విముక్తి చేయడానికి బీఎస్పీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు భరోసా ఇవ్వబో తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్య స్థాపనే లక్ష్యమని, పేదల జీవితాలు మార్చే సత్తా కేవలం బీఎస్పీకి మాత్రమే ఉన్నదన్నారు. 5లక్షల మందితో జరిగే బహిరంగ సభకు నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా బహుజన ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు వాకిటి ఆంజనేయులు, ముదిరాజ్,జిల్లా ఇంఛార్జి వెంకటేష్ , ముదిరాజ్,జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, బీఎస్పీ నాయకులు రవి యా దవ్, గోవింద్, అశోక్, బాల్ చందర్, నర్సింహా, బాల్ చందర్, రమేష్ యాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ వాసికి సేవారత్న అవార్డు

అలంపూర్ : అలంపూర్ పట్టణానికి చెందిన యాసిన్ భాషకు జాతీయ వినియోగదారుల హక్కుల సం ఘం ఆధ్వర్యంలో ఆదివారం సేవారత్న అవార్డును అందు కున్నారు. ఈ అవార్డును హైకోర్టు న్యాయమూర్తి బి. చంద్ర కుమార్, రాష్ట్ర వినియోగదారుల న్యాయస్థాన న్యాయ మూర్తి, సీవీ. సూర్యభాస్కరం ఈ అవార్డును అందజేశారు.



దళిత జర్నలిస్టుల మండల కమిటీ ఎన్నిక



నర్వ : రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు.. తెలంగాణ దళిత జర్నలిస్టుల ఫోరం నారాయణపేట జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు జీ. శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో నర్వ మండల దళిత జర్నలి స్టుల ఫోరం నూతన కమిటీని నర్వ మండల కేం ద్రంలో ఆదివారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా నర్వ మండలం దళిత జర్నలిస్టు ఫోరం నూతన అధ్యక్ష లుగా మల్లన్ కోటి శంకర్ (నవ తెలంగాణ), ఉపా ధ్యక్షులుగా ఎం. ఆంజనేయులు (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్య దర్శిగా ఎం. శ్రీకాంత్ (నమస్తే తెలంగాణ), సహాయ కార్య దర్శిగా చెన్న రాయుడు (సూర్య), కోశాధికారిగా జే బాల్ రాజు(మన తెలంగాణ), ఉప కోశాధి కారిగా బాలరాజు (ఆంధ్రప్రభ), కార్యవర్గ సభ్యులుగా ఆంజనే యులు ఆర్ టీ ఐ ఎక్స్ప్రెస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు జీ. శ్రీనివాసులు తెలిపారు. నూతన కమిటీ సభ్యులకుసంఘాల నాయ కులు, పత్రిక మిత్రులు ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మాట్లాడారు.

వివాహ వేడుకల్లో.. గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్: మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో బ్యారం శివన్న ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశం కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ బుచ్చి బాబు హాజరై నూతన గృహప్రవే శాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుటుంబ యజమానులు గొంగళ్ల రంజిత్‌కుమార్ శాలువాతో సన్మా నించారు. నెట్టెం పాడులోని మాబ న్న కుమారుడు మహేష్ వివాహవే డుక లకు నడిగడ్డ హక్కుల పోరాట స మితి చైర్మన్ , కన్వీనర్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని కేటీదొడ్డి గ్రామ ంలో సురేందర్ వెడ్స్ నాగవేణి,నర్సింహులు వెడ్స్ పరి ణిక, ఉదయ్ కుమార్ వివాహవేడుకల్లో పాల్గొని వధూ వరు లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షు డు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, కార్యదర్శి రాము, తిప్పన్న, దానియేలు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, లక్ష్మన్న, గోపాల్, జమ్మన్న, కేటి.దొడ్డి మండల నాయకులు అంజి, రాము, ఎల్లేష్, దస్తగిరి గౌడ్, సామియేల్, రాముడు,నాయకులు గుడిసె శివన్న,ఎల్లప్ప, మహాలింగప్ప,ప్యాట్ల రాములు, రమేష్, మహాదేవ్, నాగేష్, సురేష్, శివ, రామకృష్ణ, బొడ్డు దే వన్న, ప్రసాద్,కృష్ణ, కేటీదొడ్డి మండల నాయకులు అంజి, రాము, ఎల్లేష్, దస్తగిరి గౌడ్, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెం పాడు గోవిందు, ఉపా ధ్యక్షుడు మునెప్ప, కార్యదర్శి రాము, తిప్పన్న, దానియేలు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, లక్ష్మన్న,గోపాల్, ఆలూరు జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



ఈదురు గాలులకు.. రాలిన మామిడికాయలు

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల నుంచి జూరాల వెళ్లే మార్గంలో అకాల వర్షం, ఈదురు గాలులకు మామిడికాయలు రాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు మల్లికార్జున్ ఆవేదన వ్యక్తం చేశాడు. పొలం కౌలుకు తీసుకుని మామిడికాయలు కాపా డుకోగా అకాల వర్షానికి రాలిపోవడం వల్ల ఉపాధి కోల్పో యామని తెలిపారు. ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకో వాలని కోరారు.





నవతెలంగాణ

కార్మికుల బతుకులు అధ్వానం

మొదటి పేజీకి తరువాయి

ఇటుబట్టీల్లో బతుకులు దయనీయం

ఉమ్మడి జిల్లాలో ఎక్కువ బట్టీల్లో పంజాబ్, చతీస్‌గడ్‌కు చెందిన రాష్ట్రాల వారే ఉన్నారు. భూత్పూర్ సమీపంలో ఉండే ఇటుక బట్టీలోని వీరి బతుకులు దయనీయం. భార్య భర్తలు ఇద్దరికి కేవలం ఐదు వేలు మాత్రమే ఇస్తున్నారు. కారం పొడితో,ఒక పూట తింటూ... జీవనం సాగిస్తున్నారు.

మాకు బతుకు దెరువు లేదు.

భరత్ కాగతం కంపెనీ కార్మికుడు, భూత్పూరు, మహబూబ్‌నగర్

మాకు చతీస్‌గడ్‌లో బతుకు దెరువు లేక ఇక్కడికి వచ్చాము. ఇక్కడ మాకు సౌకర్యాలు లేవు. వేతనాలు తక్కువగా ఇస్తున్నారు. మా పిల్లలకు చదువుకు దూరంగా ఉన్నారు. మా పిల్లలకు చదువుతో పాటు మాకు నీళ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

మా దృష్టికి రాలేదు.

లేబర్ కమీషనర్, మహబూబ్‌నగర్

కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తాం. అయితే మీరు చెబుతున్న సమస్యలు మాదృష్టికి రాలేదు. వస్తే... వెంటనే స్పందించేవాడిని. ఇప్పటికైనా మీరు చెబుతున్న సమస్యల పట్ల వెంటనే విచారణ చేయించి చర్యలు తీసుకుంటాను.

నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే.

తిమ్మాజిపేట : ఎన్నో దశాబ్దాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవితాల్లో మార్పు లేదు నేటికి కార్మికులకు కనీస వేతనాలు అందని పరిస్థితి చట్టాలు చేసిన పాలకులు వాటిని అమలు చేయడం లేదు పోరాటాలే ఊపిరిగా తమ హక్కుల సాధన కోసం కార్మికులు నిరంతరం పోరాడుతున్నారు. తెలంగాణలోనైనా కార్మికుల తలరాతలు మారుతున్నాయా లేక పాతపాటేనా అని కార్మికులు ఎదురుచూస్తున్నారు. ఏడాదికి ఒక్కసారి వచ్చే మేడే గురించి రాజకీయ పార్టీలు నాయకులు కార్మికుల అభ్యున్నతి కోసం ఎన్నో ప్రసంగాలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రెగ్యులరైజ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.











తడిసిన ధ్యానం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ - వీపనగండ్ల

అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం పది రోజుల నుంచి కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని సకాలంలో కాంటాలు చేయకపోవడం వల్ల అకాల వర్షాలకు వీపనగండ్లకు చెందిన శివుడ రైతు ధాన్యం తడిసి మొలకలు రావడం జరిగిందన్నారు. అదేవిధంగా కొన్ని కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కాంటాలు చేసిన సంచులను తరలించడానికి లారీల కొరత వల్ల ధాన్యం తరిసిపోవడం జరిగిందన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు తడిసిన ధాన్యం కొనుగోలు చేయకుంటే రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బత్తుల రాముడు, రైతులు నాగరాజు, శివుడు, తిరుపతయ్య మంజుల తదితరులు పాల్గొన్నారు.

పట్టణ గ్రామాలలో అంధకారం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు అమరచింత పట్టణ, మండల పరిధిలోనీ చాలా గ్రామాలలో నిన్న శనివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు వర్షంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది .ఇక ఈదురుగాలులకు తీగలపై చెట్లు విరిగిపడటం ,స్తంభాలు కూలి పడటం వలన శనివారం విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజల తీవ్ర ఇబ్బందులు పడినారు. విరిగిన స్తంభాలు మండల పరిధిలోని పిన్నంచర్ల, మూలమల్ల తదితర గ్రామాలలో కరెంటు స్తంభాలు విరిగి పోవడంతో ఆయా గ్రామాలకు సరఫరా విద్యుత్ సరఫరాపూర్తిగా నిలిచిపోయింది. అదేవిధంగా ఆత్మకూరు, అమరచింత మధ్యలో 33 కేవీలైన్‌పై చెట్టుకొమ్మలు విరిగి పడడంతో కరెంట్ నీల్చిపోయింది. దీంతో ప్రజలు ఇక్కట్లు పడ్డారు. కరెంటు స్తంభాలు విరిగిపడడానికి ఎక్కువగా సిమెంట్ స్తంభాలు విరిగి పడుతున్నాయి ,వాటికి సపోర్టింగ్ తీగ స్తంభానికి కటకపోవడంతో స్తంభాలు విరుగుతున్నట్లు విశ్లేషకులు తెలిపారు. శనివారం సాయంత్రం నిలిచిన విద్యుత్ ఆదివారం మధ్యాహ్నం తిరిగి ప్రారంభమైంది.ప్రతిరోజు పర్యవేక్షణ చేసినట్లయితే భవిష్యత్తులో ఆటంకాలు జరగకుండా అవకాశం ఉంది.

వనపర్తిలో పూలే, అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్ర ముగింపు ర్యాలీ

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేడ్కర్ సందేశ్ బైక్ యాత్ర ముగింపు ర్యాలీ స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుంచి వివిధ ప్రధాన కూడలిలో ప్రయాణిస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకష్ణ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వెంకట్ రాములు, జిల్లా నాయకులు గట్టన్న, బీసన్న నారాయణ,రాజేష్,స్వామీ,రఘు, చెన్నయ్య, వెంకటేష్ ,జిల్లా కార్యదర్శి బోరెల్లి వెంకటేష్, కేశపాగ బల రాముడు, కృష్ణ రాము, పాల్గొన్నారు.

నేటి నుంచి మేడే ఉత్సవాలు

నవతెలంగాణ -వనపర్తి

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను మే ఒకటి నుండి ఏడో తేదీ వరకు నిర్వహించే మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండల రాజు పుట్ట ఆంజనేయులు అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాజు,జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ " 1886 మే 1న అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులంతా 18 గంటలు 16 గంటలు మేము పనిచేయలేమని ఎనిమిది గంటల పనిదినం కోసం పెద్ద ఎత్తున కార్మికులు సమ్మె చేశారు. ఆ సందర్భంగా కార్మికులపై పోలీసులు కాల్పులు జరిపితే కొంతమంది కార్మికులు చనిపోయారన్నారు. నేటికీ భారతదేశంలో మేడే నిర్వహించి వంద సంవత్సరాలు పూర్తి అవుతుందన్నారు. ఈ సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు పాల్గొన్నారు.

భవిష్యత్తు కాలజ్ఞాని 'వీర బ్రహ్మం'

వనపర్తి : భవిష్యత్తులో చోటు చేసుకునే పరిణామాలను అక్షర సత్యంలా బోధించి భవిష్యత్తు కాలజ్ఞానిగా పోతులూరి వీరబ్రహ్మం మారారని టీజేఏసీ నాయకులు ప్రజా వాగ్గాయకారుడు రాజారాం ప్రకాష్, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండల దేవన్న నాయుడు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 330 ఆరాధన ఉత్సవాలను టీజేఏసీ ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో కవిపండితుడు బూరోజు గిరిరాజాచారి, కళాకారుడు నందిమల్ల డప్పు నాగరాజు, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పరమేశ్వర చారి, రమేష్ చారి, గంగాధర చారి, దేవేందర్ చారి, మురళీధర్ చారి, సత్యం చారి గౌడ సంఘం నాయకుడు నాగేందర్ గౌడ్, ఎంఈఎఫ్ నాయకుడు ఎర్రం భాస్కర్, దళిత సంఘాల నాయకుడు గండు శివుడు తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మంగారి మహెూత్సవాలకు ఎంపీపి విరాళం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి దేవాలయంలో శ్రీ మద్విరాట్ వీర బ్రహ్మేంద్ర స్వామి 330 ఆరాధన మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. అనంతరం విశ్వబ్రాహ్మణులకు విరాళం అందజేశారు. వనపర్తి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోహన చారి మాట్లాడుతూ ఆదివారం బ్రహ్మంగారి దేవాలయం ఆధ్వర్యంలో, వనపర్తి పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

మహమ్మదాబాద్/ పెబ్బేరు: వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని పురస్కరించుకొని మహమ్మదాబాద్ మండల గాదిర్యాల్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ అనంతయ్య గుప్తా,వాసవి క్లబ్ మండల అధ్యక్షులు ముచ్చర్ల సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి పద్మనాభం, కోశాధికారి సత్యనారాయణ, గోవిందు నారాయణ, ముచ్చర్ల ఆంజనేయులు,ముచ్చర్ల రమేష్, గోవిందు కృష్ణయ్య ముచ్చర్ల పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని వాసవి కాలనీ నందు ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు వాసవి మాత జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం అభిషేకం, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.

ప్రభుత్వ భూమిని కబ్జాపెడుతున్నారని రెవెన్యూకు ఇన్స్పెక్టరుకు ఫిర్యాదు.

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి జాతీయ రహదారి ప్రక్కన గల సర్ఫ్ ఎక్సెల్ పరిశ్రమ ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని గ్రామ సర్పంచ్ ఇప్పనూరి శంకర్ రామ పెద్దలు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేశారు. తక్షణమే కబ్జా నిలిపివేయాలని సర్వే అయ్యేంతవరకు పెన్షన్ చేయరాదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలిపారు.

అధికారి వెంకట్ రెడ్డి వివరణ.

మీ పరిశ్రమకు ఎంత భూమి కొనుగోలు చేశారు.ఎన్ని ఎకరాలు కొనుగోలు చేశారు. ప్రభుత్వ భూమిని కాజేసే హక్కు తమకు లేదని కొత్త సర్వే వచ్చారు.సర్వే చేసేంతవరకు పనులను నిలిపివేయాలని ఫోన్ ద్వారా పరిశ్రమ యజమాన్యానికి తెలిపినట్లు వెంకటరెడ్డి తెలిపారు.

ఈద దేవమ్మకు ఘన నివాళ్లు

వీపనగండ్ల : మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన జయమ్మ అత్త ఈద దేవమ్మ ఆదివారం మృతి చెందారు. మతురాలి పార్థివ దేహానికి టీపీసీసీ రాష్ట్ర మహిళ కార్యదర్శి కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. మతురాలి కుమారుడు ధనుం జయని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

మేడే స్ఫూర్తితో దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

137వ కార్మిక పోరాట దినం"మేడే"ను ప్రపంచ వ్యాప్తంగా దీక్షా దినంగా జరుపుకుంటున్న శ్రమజీవులందరికి విప్లవ జేజేలు. మార్క్స్ పిలుపైన "ప్రపంచ కార్మికులారా ఏకంకండి!" అనే నినాదాన్ని వాస్తవ రూపం తేవడానికి శ్రమజీవులందరూ ప్రతిజ్ఞ పూనాలి. భారతదేశంలో మనువాద శక్తులు మేడే స్ఫూర్తికి భిన్నంగా కార్మిక వర్గాన్ని, ప్రజలను కులాల పేరుతో, మతాల పేరుతో విభజిస్తూ ఆదిమ కాలానికి తీసుకెల్తున్నారు.భారత కార్మిక వర్గం మరింత జాగురుతతో మనువాదుల కుట్రలు తిప్పికొడుతూ కార్మిక, కర్షక గరిష్ఠ ఐక్యతను సాధించాలి. కార్మిక వర్గ హక్కులను ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకుంటూ మనువాద పాలక వర్గాల నుండి ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యాంగాన్నీ కాపాడుకోవడానికి ప్రతిన పూనుదాం!.

1886 మేడే పోరాటం కంటే పూర్వ పరిస్థితి

మానవ జాతి చరిత్రలో 18వ శతాబ్దానికి ఒక ప్రత్యేకతుంది. పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండులో ప్రారంభమై ఐరోపాకు, అమెరికాకు విస్తరించింది.పరిశ్రమాధిపతుల దోపిడి పీడనలకు ఆకాశమే హద్దుగా నిలిచింది. కార్మికులను బానిసలుగా పనిచే యించు కునేవారు. 6,7 సంవత్సరాల పిల్లలు, మహిళలచే ఫ్యాక్టరీలలో, గనులలో, చీకటి సొరంగాలలో పనిచేయించే వారు. చిన్న పిల్లల భుజాలకు తాళు కట్టి పొగ గొట్టాలలో దింపి శుభ్రం చేయిం చేవారు. దిక్కుమొక్కు లేని పిల్లలు ఎంతో మంది చనిపోయారు. రాత్రి పగలు నిద్రాహారాలు లేకుండా యంత్రాల వద్ద నిలబెట్టి 16నుండ 20గంటలు పనిచేయించే వారు. కునుకు తీసిన, పనిచేయక పోయిన కొరడాలతో కొట్టేవారు. అధిక పని గంటలకు తోడు అధిక పనిభారం, కనీస వేతనాలు కూడా ఇచ్చేవారు కాదు. ఇలాంటి దుర్భర పరిస్థితులపై కార్మికులు ఎక్కడ కక్కడ తిరుగుబాట్లు చేసేవారు.

యూరోపు ఖండంలోను, అమెరికా లోను పనిగంటల తగ్గింపు కోసం పెద్దయెత్తున పోరాటాలు చేశారు. విధిలేని పరిస్థతులలో అమెరికన్ ప్రభుత్వం రోజుకు పదిగంటల పనికి 1837లో శాసనం చేసింది. యూరపు ఖండంలో కార్మికులు చేసిన పోరాటాల వల్ల రోజుకు 10గంటల పనిదినంగా చట్టాలు చేశారు. 1881సం॥లో చికాగో నగరంలో వివిధ కార్మిక సంఘాలు కలిసి "అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్" ఏర్పాటు చేసుకున్నారు. అందులో రోజుకి 8గంటల పనిదినం కోసం దేశవ్యాప్త సమ్మె చేయాలని నిర్ణయించారు. జనీవాలో మొదటి అంతర్జాతీయ మహాసభ 1866 సెప్టెంబర్ లో జరిగింది. ఆ సభ రోజుకి 8గంటల పనిదినం చట్టబద్ధం చేయాలని నిర్ణయించింది. ప్యారిస్ కాంగ్రెస్ సైతం తక్షణ డిమాండ్‌ల కోసం పిలుపునిచ్చింది. 1.చట్టం ద్వారా 8గంటల పని నిర్ణయించాలి. 2.బాలల శ్రమను నిషేదించాలి. 3.యువ మహిళల శ్రమపై పరిమితి ఉండాలి. 4.రాత్రి పనికి, ప్రమాదకర పనులకు ప్రత్యేక నిబంధన ఉండాలి. 5. చట్టబద్ధమైన వారంతపు విశ్రాంతి. 6. స్త్రీపురుషులకు సమానపనికి సమాన వేతనం. 7.ట్రేడ్ యూనియన్ ఏర్పా టుకు హక్కు,స్వేచ్ఛ. 1867లో ప్రచురితమైన క్యాపిటల్ ప్రథమ సంపుటంలో పనిదినం అనే అధ్యాయంలో 8గంటల పనిగురించి మార్క్స్ పేర్కొన్నాడు.

1886 మే1 చారిత్రాత్మక సమ్మె - ఎర్రజెండా పుట్టుక

అమెరికా దేశంలోని చికాగో నగర కార్మిక వర్గం ధృఢమైన విప్లవ ధృక్పధం కలవారు. కార్మికులను విప్లవ మార్గాన నడిపిస్తూండేవారు. 1886 మే 1న సమ్మెకు ముందే కొంత మంది కార్మిక నాయకులు కలిసి "8గంటల పనిదినం సంఘం" ఏర్పాటు చేశారు. ఈ సంఘం నాయకత్వంలో మే1కి ముందునాటి ఆదివారం రోజు 25వేల మంది కార్మికులతో చికాగో నగరంలో పెద్ద ప్రదర్శన జరిగింది. మే1న చికాగో నగరంలోని కర్మాగారాల నుండి లక్షలాదిమంది కార్మికులు సమ్మెలో దిగారు. చికాగో నగర వీధులన్నీ కార్మిక ప్రదర్శనలతో నిండిపోయాయి. సమ్మె కొనసాగుతూ ఉండగా మే3వ తేదిన అమెరికన్ పోలీసులు జరిపిన కాల్పుల్లో 6గురు కార్మికులు మరణించారు. ఈ దారుణ హత్యాకాండను నిరసిస్తూ మే4వ తేదిన చికాగో నగరం నడిబొడ్డున ఉన్న "హే మార్కెట్" లో కార్మికులు నిరసన సభ జరిపారు. శాతియుతంగా జరుగుతున్న సంతాప సభ మీద పోలిసులు పెద్ద ఎత్తున విరుచుకుపడ్డారు. ఎవరో బాంబు పేల్చారు. ఒక పోలీసు అధికారి మరణించారు. పోలీసులకు, కార్మికుల మధ్య జరిగిన హెూరాహెూరి పోరులో 7గురు పోలీసులు,4కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. హే మార్కెట్ మొత్తం కార్మికుల రక్తంతో తడిసిపోయింది. తమ పోరాట పటిమను తెలియ జేస్తూ ఆ రోజు ఎగురవేసిన విజయ కేతనమే నేటి మన "ఎర్రజెండా" అదే మన "అరుణకేతనం".

ఇంటర్నేషనల్ వర్కింగ్‌మెన్స్ అసోసియేషన్

ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గాన్ని ఏకంచేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. 1864సెప్టెంబర్ 28వ తేదిన లండన్‌లోని సెయింట్ మార్టిన్ హాలులో వివిధ దేశాల కార్మిక ప్రతినిధులతో మొట్టమొదటి సమావేశం జరిగింది. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ తదితర దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశానికి కారల్ మార్క్స్ కూడా హాజరయ్యారు. జర్మనీ తరుపున సెంట్రల్ కమిటీకి ఎన్నుకోబడినాడు. ఇంటర్నేషనల్ వర్కింగ్‌మెన్స్ అసోసియేషన్ ఏర్పడింది. కారల్ మార్క్స్ సమర్పించిన నిబంధానవళి, ప్రకటనలు చిన్న చిన్న సవరణలతో ఏకగ్రీవంగా అమోదించబడ్డాయి. 1848లో ప్రకటించబడిన "కమ్యూనిస్ట్ ప్రణాళిక" లోని ప్రపంచ కార్మికులారా! ఏకంకండి!! అనే పిలుపును చారిత్రక నినాదంగా సభలో మారుమ్రోగింది.

భారత దేశంలో మే డే

భారత దేశంలో పారిశ్రామిక సమ్మె మొట్టమొదటి సారిగా రైల్వేలలో జరిగినట్టుగా తెలుస్తుంది. 1862 ఏప్రిల్, మే నెలలో కలకత్తాలోని హౌరా రైల్వే స్టెషన్‌కు చెందిన 1200 మంది కార్మికులు 8గంటల పనిదినం కావాలని సమ్మె చేశారు. చికాగో కార్మికులు 1886లో నిర్వహించిన మేడే పోరాటానికి 24సం వత్సరాల ముందే భారత హౌరా రైల్వే కార్మికులు 8గంటల పనిదినం కోసం సమ్మెచేయడం ఒక చారిత్రక సంఘటన. భారతదేశంలో 1923 మే1న మద్రాసులో మళయపురం సింగార్ వేలర్ నాయకత్వంలో ప్రపధమంగా ఎర్రజెండా ఎగురవేసి మే డే నిర్వహించారు. ఏఐటీయూసీ పుట్టిన 3 ఏండ్లకే మేడే జరిగింది.

మే డే - 8గంటల పనిదినం ప్రాతిపదిక ఏమిటి?

చికాగో కార్మికుల విరోచిత పోరాటం,ప్రాణ త్యాగాల ఫలితంగా నేడు ప్రపంచ వ్యాప్తంగా 8గంటల పనిదినం అమలు అవుతుంది. 8గంటల పని మాత్రమే ఉండాలనే డిమాండ్ వెనుక ఉన్న ప్రాతిపదిక ఏమనగా ఏ దేశంలో అయిన, ఏ కాలంలో అయిన, ఎవరికైన ఒక రోజుకు 24గంటలే ఉంటాయి. ఈ 24గంటలను 3 సమభాగాలుగా విభజించి 8గంటలు విశ్రాంతి లేదా నిద్ర మరో 8గంటలు కటుంబ భాద్యతలుగా ఉంటాయి. కార్మికునికి విశ్రాంతి లేకుంటే శక్తి పునరుత్పత్తి కాదు కాబట్టి పనిచేయలేడు. అలాగే తన కుటంబ జీవితం, సామాజిక సంబంధాలు, వినోదం,విజ్ఞానం కూడా కార్మికునికి అత్యంత అవసరం. కాబట్టి పని+విశ్రాంతి+కుటుంబ జీవితం దృష్టిలో ఉంచుకుని 8గంటల పని నిర్ణయించబడింది.

- బొజ్జ బిక్షమయ్య
సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు

నియోజకవర్గాన్ని ఒక రోల్‌మోడల్‌గా తయారు

- డల్లాస్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రవాసాంధ్రుల ఆవబావాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించాలి. ఎన్ఆర్ఐగా ఉండి సేవలు చేసిన మీరు శాసన సభలో అధ్యక్ష... అనే స్థానానికి చేరుకోవాలి. డబ్బుకు విలువ పెరిగి మనిషికి ప్రాధాన్యత తగ్గుతున్న సమయంలో రాజకీయ విలువలను కాపాడాలి. మీ చేతుల మీదుగా కల్వకుర్తి ఒక రోల్‌మోడల్‌గా రూపు దిద్దుకోవాలి.మీరు తలుచుకున్న విద్య, వైద్యం ఉపాధి సౌకర్యాలు ప్రతి ఒకరికీ అందాలి. అప్పుడే మన జీవిత కల నెరవేరుతోందని ప్రముఖ ఎన్ఆర్ఐ రఘు సుంకిరెడ్డిని డల్లాస్‌లో ఉండే ప్రవాస భారతీయులు ఆయనకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఆశీర్వదించారు. శనివారం అమెరికాలోని డల్లాస్ టెక్సాస్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు ఆయనకు ఆత్మీయ సమ్మేళనం జరిపి



ఆలింగనం చేసుకున్నారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా పేదులకు విద్య, వైద్యంతో పాటు యువతకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు పట్ల ఆయనను అభినందించారు. రఘు సుంకిరెడ్డి కల్వకుర్తి నుండి ఎమ్మెల్యేగా పోటీచేస్తే... ఆయనకు ఎన్ఆర్ఐల సంపూర్ణ మద్ధతు ఉంటుందని వారు బరోసా ఇచ్చారు. ప్రతి ఒకరూ రఘు సుంకిరెడ్డిని ఆదర్శంగా తీసుకొని రాజకీయాలలో విలువలు కాపాడాలని వారు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ప్రముఖ ఎన్ఆర్ఐలు జితెందర్‌రెడ్డి, శ్రీధర్, నరేందర్, బంగార్‌రెడ్డిలు అనేక విశాయాలు ప్రజల దృష్టికి తీసుకొచ్చారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు ఎన్పీ వెంకటేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో శ్రీహనుమాన్ కరాటే. యోగా అసోసియేషన్ ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన వేసవి కరాటే శిక్షణా శిబిరాన్ని ఎన్పీ వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించేవారు చదువులో కూడా ముందుంటారని తెలిపారు. ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కరాటే మాస్టర్ వెంకటేశ్ మాట్లాడుతూ వేసవి కరాటే. శిక్షణ 40 రోజులపాటు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కె.నర్సింలు, ప్రశాంత్, ముత్యం, రాంచంద్రయ్య, బాలకృష్ణ గౌడ్, సురేష్ కుమార్, సాంబశివుడు, మహేష్, శంకర్, శ్రీను, హరి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



2న మాల మాదిగ ఉపకులాల సమావేశం


వీపనగండ్ల : కొల్లాపూర్ పట్టణంలో 2వ తేదీన మాల మాదిగ ఉప కులాల సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ దండోరా జానపద కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గంలోని మండలాలలో ఉన్న మాల సంఘాల మాదిగ సంఘాల ముఖ్య నాయకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కోడుగల్ యాదయ్యకు దళిత రత్న అవార్డు

జడ్చర్ల : జడ్చర్ల జడ్పీటీసీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ దళిత బిడ్డ అయిన కోడుగల్ యాదయ్యకు ప్రభుత్వం దళిత రత్న అవార్డును ప్రకటించింది.ఆదివారం నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ఆయనకు అవార్డు అందజేశారు. తనకు ప్రజాసేవ చేసేందుకు అవకాశమిచ్చిన మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కుక్కల తరలింపు

ఆత్మకూరు : అమరచింత మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద నివారించాలని వివిధ కాలనీ ప్రజలు గతంలో ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు, 8వ వార్డులో కుక్కలు కొంతమందికి దాడి చేశాయి ,కొంతమందికి గాయాలు అయ్యాయి. కావున పట్టణ ప్రజల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ అధికారులు ఆదివారం కుక్కల తరలింపు కార్యక్రమాన్ని చేపట్టారు.అందుకు మున్సిపాలిటీ ప్రజలు అధికారులకు కతజ్ఞతలు తెలిపారు, అదే విధంగా పందులను తరలించాలని కోరారు.









నైపుణ్యత పెంపొందించుకోవాలి : ఎస్సై

నవ తెలంగాణ -వెల్దండ

విద్యార్థులు చదువులతో పాటు వ్యక్తిగత నైపుణ్యత పెంపొందించుకోవాలి ఎస్ఐ శ్రీనివాస్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎన్నం భూపతి రెడ్డి అన్నారు. ఆదివారం శృతి లయ కల్చర్ అకా డమి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తక్షశిల పాఠశాలలో నిర్వ హించిన వేసవీ శిక్షణ శిబిరాన్ని ఎస్ఐ, సర్పంచ్, సంఘ సేవకులు పాపి శెట్టి రాము, సలహాదారులు తిరుపతి గౌడ్తో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. శిబిరాన్ని జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్, సర్పంచ్ భూపతిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు కల్గి ఉండాలని సూచించారు. ఆటపాటలతో పాటు విద్యార్థులకు పలు అంశాల పైన శిక్షణ ఇస్తున్నటు వంటి శృతి



లయ కల్చర్ అకాడమీని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శృతి లయ అకాడమీ అధ్యక్షుడు దార్ల చిత్తరంజన్ దాస్, పురిరమేష్, అకాడమీ సభ్యులు సంతోష్, శ్రీరామ్, జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా డీఎన్ఆర్

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మిడిక జంగారెడ్డి



ఊరుకొండ : మృతుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉంటూ.. బాధిత కుటుం బాలకు ఆర్థిక చేయుతనిస్తున్న మాధారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి(డీఎన్ఆర్) అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మిడిక జంగారెడ్డి అన్నారు. మం డలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుద్ధారం రాజ మల్లయ్య(50) అనారోగ్యంతో బాధప డుతూ మృతి చెందాడు. గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని ద్యాప నిఖిల్ రెడ్డికి తెలియజేయడంతో తక్షణమే స్పం దించిన నిఖిల్ రెడ్డి డీఎన్ఆర్ యువసేన పేరిట రూ. 5వేల ఆర్థిక సా యం అంద జేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జంగారెడ్డి మా ట్లాడుతూ.. మండల ప్రజలను ఎల్లవేళలా ఆదుకుంటూ, తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ద్యాప నిఖిల్ రెడ్డి గరిబోళ్ల గుండెల్లో గూడు కట్టుకున్నారని, నిరుపేద కుటుంబాలకు పెద్దకొడుకు అయ్యారని తెలిపారు. కార్యక్రమం లో అనిల్, ఆంజనేయులు, లక్ష్మయ్య, జంగయ్య, అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి మహెూత్సవం

నవ తెలంగాణ- వెల్దండ



మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో వీరబ్ర హ్మేంద్రస్వామి 330 వ ఆరాధన మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారి ఊరేగింపు, ప్రత్యేక అభిషేకాలు, విష్ణు సహస్ర నామ యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిచారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆరాధన ఉత్సవాలలో మాజీ జా తీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, గ్రామ సర్పంచ్ భూప తిరెడ్డి, విజేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, కేసర వెంకటయ్య, మల్లేష్ ముదిరాజ్,, మట్ట వెంకటయ్య గౌడ్, తోపాటు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదానం కృష్ణయ్య, పాండు చారి, జంగా చారి, రామా చారి, అంజయ్య చారి, చెన్నయ్య,, రామకృష్ణ, సత్యనారాయణ, వేణుగోపాల చారి, వెంక టాచారి,, రాఘవచారి, శ్రీశైలం, పరిపూర్ణ చారి నరేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

మే డే ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్

నవతెలంగాణ -కందనూలు

మేడేలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం నాగర్‌కర్నూల్‌లో సమావేశంలో పా ల్గొని మాట్లాడారు.. 137వ మే డే ప్రాధా న్యతతో కూడుకున్నదని, గతంలో ఎన్నడూ లేని విధంగా కార్మికులపై దమన కాండ కొనసాగుతున్నదని కార్మికులు తమ హక్కుల్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 26 కార్మిక చట్టాలను నరేంద్ర మోదీ నాలుగు లేబర్ కోర్డులుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకునేం దుకు భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని కార్మికవ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య కో-శాధికారి అశోక్, సహాయ కార్యదర్శి దశరథం తదితరులు పాల్గొన్నారు.

తాడూరు : మేడేను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం మం డల కమిటీ సమావేశంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మా ట్లా డారు.. కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోర్డులుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకునేందుకు భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కాశన్న, శ్యాంసుందర్, కృష్ణయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..



తాదూరులో..

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని కల్వకోలు గ్రామానికి చెందిన కె నర్సింహ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం పీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావుకు తెలియపరచగా ఆయన వెంటనే స్పం దించి బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజే యాల్సిందిగా ఆదేశించగా ఆదివారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం రసూల్ కల్వకోల్ గ్రామా నికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనం తరం బాధిత కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ స భ్యులకు అందజేశారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గు లాం రసూల్, కల్వకోల్ గ్రామ అధ్యక్షుడు వెంక టస్వామి, కడ్తల చిన్న రాములు, రామకృష్ణ, లక్ష్మయ్య, చంద్రయ్య భీమయ్య పాల్గొన్నారు.



ఆరోగ్యమే మహాభాగ్యం

- సర్పంచ్ వీరెడ్డి పర్వత్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

మానవాళి మనుగడలో అతి ప్రధానమైనది ఆరోగ్యమే మహాభాగ్యమని ముచ్చర్లపల్లి సర్పంచ్ వీరెడ్డి పర్వత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముచ్చర్లపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో కల్వకుర్తి శ్రీ వెంకటరమణ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక సర్పంచ్ వీరెడ్డి పర్వత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శ్రీ వెంకటరమణ ఆస్పత్రి యజమాన్యం తమ గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, బక్క జంగయ్య, కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి దార బంగారయ్య, రాఘవేందర్, వెంకటేష్, శ్రీ రామచంద్రయ్య, వెంకటరమణ, ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శరత్‌కుమార్, రంజిత్, వెంకటస్వామి, అదిల్ నాగరాజు,ఆస్పత్రి సిబ్బంది రాజేష్, ఆంజనేయులు, తులసిరామ్, ఇజాజ్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, బక్క జంగయ్య, శిరీష, వీణ నందిని, హెల్త్ సూపర్వైజర్ దార ప్రసాద్, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ లక్ష్యం

- బీఎస్పీ మండల అధ్యక్షుడు చరణ్



నవతెలంగాణ - ఊరుకొండ

బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేస్తున్న బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) తోనే సాధ్యమవుతుందని బీఎస్పీ ఊరుకొండ మండల అధ్యక్షుడు చరణ్ అన్నారు. ఆదివారం ఊరుకొండ మం డల కేంద్రంతో పాటు గుడిగానిపల్లిలో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు అధినేత్రి మాయావతి అధ్యక్షతన ఈనెల 7న హైదరాబాద్ నగరంలో అసమానతలు, అణచివేతల దొరల గడీల పాలన నుండి విముక్తి కోరుతూ నిర్వహించే తెలం గాణ భరోసా సభ వాల్ పోస్టర్‌ను బీఎస్పీ నాయకులతో కలిసి విడుదల చేశారు. తెలంగాణ భరోసా మహాసభకు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు చరణ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్చర్ల సోషల్ మీడియా శేఖర్, బిస్పీ నాయకులు బాలస్వామి, వెంకటేష్, బాలరాజు, మన్యం, శివ, ప్రశాంత్, బాలమైసయ్య. కళమ్మ పెంటమ్మ, మనెమ్మ, భారతమ్మ, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు నగేష్, రవితేజ, ఆజాద్, మహేందర్, కుమార్, హరీష్, బాలరాజు, శ్రీశైలం, నగేష్, మహేష్, వెంకటయ్య, బీఎస్పీ సభ్యులు. చంద్రశేఖర్, కృష్ణ, జానీ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి ఎమ్మెల్యేగా పోటీ చేయాలి

నవతెలంగాణ- వెల్దండ

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున సభలు పెట్టి మద్దతు తెలుపు తున్నారు. డల్లాస్, టెక్సాస్, హెూస్టన్‌లలో నివసిస్తున్న ప్రవాస భారతీయులు సుంకిరెడ్డిని ఆహ్వానించి తమ మద్దతు ప్రకటించారు. ఐక్యత ఫౌండేషన్ స్థాపించి పేద ప్రజల కోసం గ్రామాల అభివృద్ధి కోసం ఆపదలో ఉన్న వారికోసం కృషి చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని అభినందించారు. ప్రతి ఒక్కరూ రాఘవేందర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోనీ ముందుకు సాగాలని సూచించారు.

యాదయ్యకు ఘన సన్మానం

- విశ్రాంత ఎంఈవో వై దేవదానం

నవతెలంగాణ- తెలకపల్లి

శిష్యుడు ఎదిగినప్పుడే గురువుకు అమితమైన ఆనందం అలాంటి సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది చిన్ననాటి నుండి నిరుపేద కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా స్వయంకృషితో ఎదిగిన శ్రమజీవి సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్యను ఆయన గురువు ప్రముఖ కవి మాజీ విశ్రాంత ఎంఈవో వై దేవదానం ఆదివారం మండల కేంద్రానికి చేరుకొని తన శిష్యుడు ఎం యాదయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాను చదువు చెప్పిన పూర్వ విద్యార్థి మామిళ్లపల్లి యాదయ్య కష్టపడి ఎదగడంతోపాటు ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చేస్తుండడం ఎంతో ఆనందించదగిన విషయమన్నారు. ఈ సందర్భంగా మామిళ్లపల్లి యాదయ్య తన గురువు వై దేవదానం ఆశీస్సులు తీసుకున్నారు.



వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు





పెద్దకొత్తపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా వీవోఏలు నిరవధిక సమ్మెను గత 14రోజులుగా చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని వారి సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆదివా రం మండల కేంద్రాల్లోని ఐలమ్మ విగ్రహం పక్కన గత 14రోజులుగా మండల వీవోలు చేపట్టిన నిర వధిక సమ్మెకు సీఐటీయూ సం ఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర సరుకులు, పెట్రోల్ ధ రలు, పెంచుతుంది గాని వీవోఏల జీతం పెం చడం లేదని, 3900 వేతనంతో ఎట్లా జీవి స్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీస వేతనాల చట్టం ప్రకారం 8గంటల పని చేస్తే కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని చట్టం లో ఉన్న పాలకవర్గాలు ఎందుకు అమ లు చే యడం లేదని ఆయన ప్రభుత్వాన్ని నిల దీశారు. ఐకేపీ, వీవోఏఏలు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, వివిధ దఫాలుగా పోరాటాలు, సమ్మెలు చేస్తు న్న ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరవ ధిక సమ్మె చేయాల్సిన దుస్థితి ఏర్పడిం దన్నారు. ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులు గా గుర్తించి, ఉద్యోగభద్రత కల్పించి, సర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇచ్చి, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీవోఏల వ్యక్తిగత ఖాతాలో చెల్లించి, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చి వీవోఏల సమస్యలను పరిష్కరించే అంతవరకు సమ్మె కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం, వీవోఏల మండల అధ్యక్షుడు గుండు వెంకటయ్య, కార్యదర్శి సావిత్రి, పార్వతమ్మ సువర్ణ, తిరుపతమ్మ, నజియా, మహేశ్వరి, శ్రీనివాసులు, ఆరిఫా, కురువ ఎయ్య కాశన్న, రాజు, గోపాల్, అన్నపూర్ణ, రమేష్, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

తెలకపల్లి : రాష్ట్రంలో ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం వీవోఏలు చేపట్టిన నిరసన దీక్షలు 14రో జుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీవోఎలకు ఉద్యోగభద్రత కల్పించి కనీస వేతనం రూ. 26 వేల రూపా యలను ప్రకటించాలని తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధా, ఉపా ధ్యక్షుడు ఖాజాజి, నీలమ్మ, విజయ, ఉమా, శివ, పరహత్‌బేగం, పాల్గొన్నారు.


ధరూర్ : పంచాయతీ కార్యదర్శుల రెగ్యుల రైజషన్‌కు మద్దతు తెలియజేయడం జరిగింది. పంచాయతీ కార్యదర్శులు గ్రామ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించిన జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యూలర్ చేయాలని కోరారు.


తెలకపల్లిలో..











పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె

ఉండవెల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని చేపడుతున్న సమ్మె ఆదివారానికి మూడో రోజుకు చేరింది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శుల సంఘం, మండల నాయకులు మహేష్ పాల్గొన్నారు.